విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి దేశాన్ని కాపాడుకుందాం

మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-చింతలపూడి : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132 వ జన్మదిన వేడుకలు చింతలపూడి ఫైర్ స్టేషన్ సెంటర్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పుష్ప మాల అలంకరణ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి డా. బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాలు, కులాలు జాతుల వారికి సమానహక్కులు ఉండాలని పేర్కొంటూ వాటిని రాజ్యాంగంలో పొందుపరచి తద్వారా సమ సమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ జానకి రెడ్డి, జెడ్పిటీసిలు యం. నీరజ, పల్నాటి బాబ్జి, యంపిపి బి. రాంబాబు, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, డి ఆర్ వో ఏ.వి.ఎస్.ఎస్ మూర్తి, సోషల్ వెల్ఫేర్ జె మధుసూదనరావు, ఆర్డీవో ఝాన్సీ రాణి , జెడ్పి సిఇఓ రవికుమార్, డిఇఓ ఎన్ వి రవిసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

- జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి

విశాలాంధ్ర-ఏలూరు: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి తెలిపారు. శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 132వ జయంతి వేడుకలు జిల్లా మెప్మా ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఈ జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి ,జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి ఏ. వి.ఎస్. ఎస్.మూర్తి, డిఆర్డిఏ పిడి విజయరాజు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఇమాన్యుల్ ,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎస్. వెంకటకృష్ణ, దళిత నాయకులు ప్రజలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని యువతీ, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, మెప్మా సంఘ సభ్యులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి డి.ఆర్.ఓఏవిఎస్ఎస్ మూర్తి, ఎక్స్ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రసాదు, కలెక్టరేట్ లోని సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భవన నిర్మాణ కార్మికులంతా వెల్ఫేర్ బోర్డులో చేరాలి

కార్డుల పంపిణీ సభలో సోమసుందర్

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : భవననిర్మాణ కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్య క్షులు డి.సోమసుందర్ కోరారు.వెల్ఫేర్ బోర్డ్ లో చేరిన కార్మికులకు సభ్యత్వకార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిపాయిపేట భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఏరియా తాపీ , వడ్రంగి, సెంటరింగ్ , రాడ్ బెండింగ్ , వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.

కార్యక్రమంలో డి.సోమ సుందర్ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు ,వారి కుటుంబ సభ్యులకు పెళ్ళి, ప్రసూతి , అనారోగ్యం , పిల్లల చదువు , ప్రమాదమరణం , సహజ మరణం వంటి సందర్భాల్లో వెల్ఫేర్ బోర్డ్ నుండి ఆర్థిక సహాయం ఉందని వివరించారు. క్లైములు పరిష్కారం కావడంలేదన్న పేరుతో బోర్డులో నమోదుకావడం మానవద్దని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.గడువు పూర్తవుతున్నవారు తమకార్డులను తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. సభ్యత్వకార్డుల పంపిణీ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ , ప్రధానకార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ , కోశాధికారి కాకర్ల రాంబాబు, జిల్లా యూనియన్ కమిటీ సభ్యుడు కోడె సాయిబాలాజీ తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా అరవైమంది కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ నుండి జారీఅయిన కార్డులను పంపిణీ చేశారు.

ఆర్థిక అసమానతలు తొలగించిన విజ్ఞాన యోధుడు అంబేద్కర్

విశాలాంధ్ర - పెంటపాడు :దేశంలో ఆర్థిక అసమానతలను, కుల వ్యవస్థను, అంటరానితనాన్ని నిర్మూలనకు కృషి చేసిన విజ్ఞాన యోధుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని సిపిఐ మండల కార్యదర్శి,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణ రావు అన్నారు. ప్రత్తిపాడు గ్రామంలో బాబూ జగ్జీవన్రామ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, ఎమ్మార్పీఎస్. నాయకులు పెనుమాక గాంధీలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సురగాల రాంబాబు, పెనుమాక సుదర్శన్, రేపల్లి సుబ్బారావు, ఉప్పాడ సచిన్, పెదమూర్తి రాజు, పెనుమాక అనిల్, రాము, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో : కుల వివక్షతకు వ్యతిరేకంగా బిఆర్ అంబేద్కర్ పోరాడారని సీపీఐ మండల కార్యదర్శి జెవి రమణ రాజు అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జే.వి.రమణ రాజు,మండల కమిటీ సభ్యుడు గొలిమే బాల యేసు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ

సందర్భంగా రమణ రాజు మాట్లాడుతూ ఎన్నో వందల ఏళ్లుగా ఉన్న కులవివక్షత,అంటరానితనం వంటివి అంబేద్కర్ చేసిన ఉద్యమాల వల్ల దేశంలో చాలా చోట్ల చాలావరకు తగ్గిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను సంపూర్తిగా సాధించడానికి ప్రతి ఒక్కరూకృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి

ఏలూరు జిల్లా ఏలూరు మండలం. పల్లం కాట్లంపూడి గ్రామానికి చెందిన **కూచిపూడి వెంకట గణేష్ సన్నాఫ్ దశరథ రామయ్య** అను నాకు చెందిన టెన్త్ క్లాస్ టీసి మరియు టెన్త్ క్లాస్ మార్క్సలిస్ట్ మరియు ఇంటర్ టీసి మరియు ఇంటర్ మార్క్ లిస్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్లను ఈనెల 1వ తేదీన నా జిరాక్స్ పని నిమిత్తము మా ఇంటి వద్ద నుండి తీసుకొని పెద్ద పోస్ట్ ఆఫీస్‌సెంటర్‌లోని జిరాక్స్ షాపు వద్దకి వెళ్లి అక్కడ చూచుకొనగా కనబడలేదు తక్షణమే వచ్చిన మార్గంలో వెళ్లి మార్గమధ్యంలో పలువురిని విచారించిన ఆ సర్టిఫికెట్స్ దొరకలేదు కావున ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఎవరికైనా దొరికినచో ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్లో గాని ఈ క్రింది అడ్రస్‌లో గాని అందించగలరు.

కూచిపూడి వెంకట గణేష్ సన్నాఫ్ దశరథరామయ్య
డోర్ నెంబర్ . 2-3. ఏలూరు మండలం..
పల్లం కాట్లంపూడి ఏలూరు జిల్లా. ఏపి-534004
మొబైల్ నెంబర్..8500176828.

ప్రారంభమైన సీపీఐ, సీపీఎం ప్రచార భేరి

విశాలాంధ్ర-ఏలూరు: నాడు అనేకమంది త్యాగధనుల పోరాట స్ఫూర్తితో బ్రిటిష్ వారిని ఎదిరించి సాధించుకున్న స్వాతంత్ర్యం పెను ప్రమాదంలో పడిందని, దాన్ని కాపాడుకోవడానికి ప్రజలు మరల జాతీయోద్యమ స్ఫూర్తితో ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ. రవి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మతోన్మాద కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాలపై చేపట్టిన ప్రచార భేరి యాత్రను ఏలూరులో ప్రారంభించారు. తొలుత ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ, సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు సీపీఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పల్లెం కిషోర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య, రవి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మోదీ, అమిత్ షా నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ కూటమి ప్రజల మధ్య మతవిద్వేషపు చిచ్చురాజేస్తున్నాయని విమర్శించారు. మరోవైపు అదానీ, అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం జనసేనలు బిజెపిని నిలదీయడం లేదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం పార్టీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అంబేద్కర్ జయంతి రోజు నుండి మేడే వరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన పట్టణాల్లో ప్రజలను చైతన్య పరచడానికి ప్రచారభేరి యాత్రలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రచార బేరి యాత్రను ఏలూరు నుండి సీపీఐ రాష్ట్ర నాయకులు డేగా ప్రభాకర్, సిపిఎం సీనియర్ నాయకులు బి. సోమయ్య జెండా ఊపి ప్రారంభించారు.

భీమవరంలో: దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్న దని, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం ఏర్పడిందని, మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపితేనే ప్రజాస్వామ్యానికి మనుగడని ఆ దిశగా ప్రజాపోరు సాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. భీమవరంలో శుక్రవారం సిపిఐ - సిపిఎం ఆధ్వర్యంలో రాజకీయ ప్రచార భేరి సభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. వాసుదేవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోనాల భీమారావు మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ చేసిన తప్పిదాలనే మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తున్నదని ధ్వజమెత్తారు. విదేశాల్లో మూలుగుతున్న నల్ల ధనాన్ని రప్పించి ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తానన్న మోడీ మాట తప్పాడని కోనాల విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను తుంగలోకి తొక్కి కార్పొరేట్లకు అనుకూలమైన లేబర్ కోడ్లను తీసువచ్చిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఇవ్వాల్సిన జీఎస్టీ నిధులను సైతం ఇవ్వడంలేదన్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి నోరు మెదపడం లేదన్నారు. రాజ్యాంగ బద్ధ సంస్థలను తనకు అనుకూలంగా నడిపిస్తోన్నదన్నారు. చివరకు న్యాయ వ్యవస్థలో కూడా తన జోక్యాన్ని పెంచి తన అనుకూల తీర్పులు రాబట్టుకుంటోందని విమర్శించారు. అనంతరం ప్రకాశంచౌక్ సెంటర్ నుండి అంబేద్కర్ చౌక్, ప్రకాశం చౌక్ మీదుగా తహసీల్దారు కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సిపిఐ జిల్లా నాయకులు ఎం.సీతారాం ప్రసాద్, సికిలే పుష్పకుమారి, కళింగ లక్ష్మణరావు, మల్లుల శ్రీనివాసరావు, ఆకల రాము, సనపల శ్రీనివాసరావు, నాగిడి శాంతమూర్తి, గంజి రాజ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. వైకుంఠరావు, జె.సత్యనారాయణ, చెల్లబోయిన వెంకటేశ్వరావు, బి. చైతన్య ప్రసాద్, డి. నాగు, కె. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నరసాపురంలో: బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా పనిచేస్తున్నదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు, సిపిఎం జిల్లా నాయకులు కవురు పెద్దిరాజు విమర్శించారు. శుక్రవారం పట్టణంలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రచార భేరి,ర్యాలీ నిర్వహించారు. తొలుత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు, పెద్దిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక చర్యలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు మేలు చేకూర్చుతోందని విమర్శించారు.. కార్మిక చట్టాలు మార్పు,జి ఎస్ టి రూపంలో పన్నుల భారం వేస్తూ రాష్ట్రాల హక్కులు కాల రాస్తున్నదన్నారు. ఈ ప్రచారభేరిలో మండల కార్యదర్శి నెక్కంటి క్రాంతికుమార్, పట్టణ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయ్ రావు, సిపిఐ నాయకులు శ్రీనివాస్, నాగళ్ళ భాస్కరరావు,సిపిఎం మండల కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో: బిజెపి ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలను ఎండగట్టి దేశాన్ని కాపాడుకుందామని సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రీ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ, సిపిఎం ప్రచారభేరి కార్యక్రమాన్ని పట్టణ పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశానికి కాపలాదారు గా ఉంటానని

ఎన్నో మోసపూరితమైన మాటలు చెప్పి ప్రధాని మోడీ దేశాన్ని కార్పొరేట్లకు,కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను, అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ళ కాలంలో అభివృద్ధి సూచిలో అట్టడుగు స్థాయికి దిగజారిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కరెడ్ల రామకృష్ణ, జవ్వాది శ్రీను, శిద్దిరెడ్డి శేషుబాబు,మడకా రాజు,పోతు శ్రీను, అల్లం రాము, దాస్యం రాము, రావూరి బాబీ,తాటికొండ గంగాభవాని, వద్దాది మేరీ, ఉయ్యూరి సత్యనారాయణ, వద్దాది కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నూజివీడు టౌన్: సిపిఐ, సిపిఎం జాతీయ సమితిలు పిలుపులో భాగంగా శుక్రవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని స్థానిక శ్రీనివాస సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మానవతావాది, ఆర్థిక వేత్త, ఆర్థిక సంబంధాలను గుర్తించిన మేధావి అని కొనియాడారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని,ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీసి అడగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశ ప్రజలపై ఒకే విద్య, ఒకే భాష, ఒకే పన్ను విధానాన్ని బలవంతంగా రుద్దుతున్నారన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవారానికి కేంద్రం చేస్తున్న ద్రోహం, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ , వ్యతిరేకిస్తూ ఏప్రిల్30 వరకు జరిగే పాదయాత్ర లో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రచార బేరిని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు, అరసం జిల్లా కార్యదర్శి శిఖ ఆకాష్, శేషయ్య, ఒక యూనియన్ అధ్యక్షులు మాదిరెడ్డి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కోలా రామమూర్తి,సీఐటీయూ నాయకులు ఎన్ ఆర్ హనుమాన్లు, ఐ ఎ ఎల్ నాయకులు ఎస్ కే జానుబాబు , బాణావతి రాము, గంగాధర్ రావు, మొఖర్జీ, , ఐద్వా మహిళా సంఘం నాయకులు పద్మాంజలి తదితరులు పాల్గొన్నారు.

ముసునూరులో : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బలహీనవర్గాల అభివృద్ధికి ఎనలేనికృషి చేశారని సిపిఐ నాయకులు రాయ్యంకుల లక్ష్మణరావు అన్నారు. మండలంలోని ముసునూరు తహశీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ దాసరి సుధ, సిల్క్ నగర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొప్పల బాబురావు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, ఎంపిపి పాఠశాల్లో హెచ్.హన్నమణీ, వేల్పుచర్లలో టిడిపి నాయకులు పర్వతనేని గంగాధర్‌రావు, మానం వంశీ, మానం విజయ్‌కుమార్,కాట్రేనిపాడులో సర్పంచ్ గద్దల సుహాసిని మోహనరావు, చింతలవల్లిలో పిల్లి మురళి, లోపూడిలో జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్, సర్పంచ్ పేరం కృష్ణ, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, గోపవరంలో సర్పంచ్ కంచర్ల వాణి, వైస్ ఎంపిపి -2 పాముల గంగాధరరావు, కోర్లగుంటలో సర్పంచ్ నక్కనబోయిన సత్యనారాయణ, ఎంపిటిసి సుందరరావు, మూల్పూరి నాగవల్లేశ్వరరావు, వలసపల్లిలో సర్పంచ్ చలసాని దామోదరరావు, సిపిఎం నాయకులు, గుడిపాడులో టిడిపి నాయకులు కొల్లి గంగారామ్, మందలపు ధర్మరాజు,ఆధ్వర్యంలో ఆంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



తణుకులో:ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పివి ప్రతాప్ పిలుపునిచ్చారు. సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 30 వరకూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రచార జాతాను శుక్రవారం తణుకు పట్టణం లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎన్ టి ఆర్ పార్క్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ, సీపీఎం నాయకులు పూలమాలలు వేసి ప్రచార జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా తణుకు లో 5 వ వార్డు లో ఇంటి ఇంటి కి కరపత్రాలు పంచి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బొద్దాని నాగరాజు, పివి ప్రతాప్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనులు బ్రిటిష్ వలస పాలనను ఎదురించి తరిమికొట్టి మనకు స్వాతంత్ర్యం తెచ్చారని నేడు అదే స్వాతంత్ర్యం పెను ప్రమాదం లో పడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్ స్పందించక పోవటం దుర్మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి. అప్పలస్వామి, బొద్దాని మురళి, బండి సత్యనారాయణ, బొద్దాని కృష్ణ కిషోర్,సీపీఐ సీపీఎం నాయకులు కామన మునిస్వామి,అడ్డగర్ల అజయ్ కుమారి, గుబ్బల వేంకటేశ్వర రావు, దక్షిణామూర్తి, శ్రీహరి, పుట్టా అమ్మిరాజు, శ్రీనివాస్ రాజు, రమేష్, నమ్మి రాజు, పతివాడ రాంబాబు, నుడగల అప్పారావు, సారికపల్లి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరులో: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఐ, సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఇందుకోసమని ప్రజలను చైతన్యం చేయడం కోసం శుక్రవారం నుండి 30వ తేదీ వరకు ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా కుక్కునూరు లో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని సిపిఐ, సిపిఎం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో సీపీఐ కుక్కు నూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి,సహాయ కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి వై.నాగేందర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. నిత్యా వసర వస్తువుల ధరలు గ్యాస్, పెట్రోల్ ,డీజిల్ ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేని విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొన్నె లక్ష్మయ్య, కూరాకుల బాబురావు,సోడె నాగేష్, వరసా నాగేశ్వరరావు, మారయ్య, కణితి రాము , పూరెం లక్ష్మయ్య, సిపిఎం నాయకులు మహబూబ్ పాషా,పట్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

టి నరసాపురంలో: కేంద్రంలో బిజెపికి చమర గీతం పాడాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి ఎస్ సాగర్ పిలుపునిచ్చారు. బిజెపిని గద్దె దింపుదాం -దేశాన్ని కాపాడుదాం నినాదంతో సిపిఐ, సిపిఎం ల ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రచార భేరీ యాత్రను సిపిఐ మండలం కార్యదర్శి సాకా గంగరాజు శుక్రవారం ప్రారంభించారు. ముందుగా చిన్న గుర్వాయి గూడెంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం తన మతతత్వ ఫాసిస్టు విధానాలతో దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామిక విలువలకు విఘాతం కలిగి స్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని తెలిపారు .సిపిఐ మండల కార్యదర్శి సాకా గంగరాజు మాట్లాడుతూ మోడీ పోల వరం ప్రాజెక్టు నిర్మాణం, ప్రత్యేక హోదా విషయంలో మాటతప్పి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తల పెట్టిన ప్రచార భేరీ యాత్రలో మండల ప్రజలంతా పాల్గొనాలని ఆయన పిలుపిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల సత్య నారాయణ, తాడిగడప జయరాజు, వీరంకి వెంకట్రావు. పోలగాని సత్యనారాయణ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడులో : సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి గోడపత్రికను శుక్రవారం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర ప్రభుత్వాని గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. బీజేపీ కొనసాగిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల ప్రవేటీకరణ విధానాలను తిప్పి కొట్టాలన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కల్పించడంపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యదర్శి కారం ధారయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు మడివి దుర్గారావు, సీపీఎం మండల కార్యదర్శి దర్ముల రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యర్రా మధు, సీపీఐ, సీపీఎం నాయకులు వంగపండు రాంబాబు, కారం వెంకటరావు, గుమ్మల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. వేలేరుపాడు ఆటో సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన అనంతరం సీపీఐ - సీపీఎం లు తలపెట్టిన ప్రచార భేరి కార్యక్రమ సీపీఐ వేలేరుపాడు మండల కార్యదర్శి బడిస రాము అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యమ్.డి మునీర్ మాట్లాడుతూ ,ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇవ్వాలని,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

చింతలపూడిలో:ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అని వామపక్షాలు పిలుపునిచ్చాయి. శుక్రవారం చింతలపూడి పట్టణంలో ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి మోదీని గద్ద దింపండి దేశాన్ని కాపాడండి అంటూ ప్రచార బేరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఐ మండల కార్యదర్శి

కంచర్ల గురవయ్య అధ్యక్షత వహించారు. కంచర్ల గురవయ్య,సిపిఎం నాయకులు ఎస్ సూర్యకుమార్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి పుల్లారు సోమశేఖర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయ వలసిన సమయం ఆసన్నమైంద న్నారు. ఈ ప్రచార బేరి కార్యక్రమంలో ముందుగా వామపక్ష నాయకులు బోడ వజ్రం, ఎస్. సూర్య కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, సిపిఐ మండల కమిటీ సభ్యులు దొంత కృష్ణ, పట్టణ కార్యదర్శి ఎస్ కే జానీ, పి రామకృష్ణ, సిపిఎం మండల కన్వీనర్ ఆర్ వి. సత్యనారాయణ, ఎన్ .సత్యనారాయణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో: మతోన్మాద బీజేపీని సాగనంపాలని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రచార బేరి యాత్రను స్థానిక ఎస్‌సి కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు, రాంబాబు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి గొంతు ఎత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, లక్క లక్ష్మణరావు, యెల్లు బోయిన లక్ష్మి, మోటూరు నారాయణ, ఆకుల దుర్గారావు, వెలగల రామారావు, ఎస్ గిరి, తంబారావు, ఎం సురేష్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎం. నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోటలో : నరేంద్ర మోడీ పాలనతో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, సిపిఎం జంగారెడ్డి గూడెంమండల కార్యదర్శి ఎం జీవరత్నం ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కామవరపుకోటలో ప్రచార బేరి నిర్వహించారు. కామవరపుకోటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, బి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆచంటలో: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిసూ_సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ఆచంటలో ప్రచారభేరి పాదయాత్ర నిర్వహించారు. సీపీఐ నాయకులు పి.పి.సి జోషి ,సీపీఎం నాయకులు రాజరామ్మోహన్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో :పోడూరు మండలంలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారభేరి పాదయాత్ర నిర్వహించారు. మోడీ, జగన్ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సీపీఐ నాయకడు ఆళ్ళ సత్యనారాయణ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

ఉండిలో : ప్రజా సంక్షేమం విస్మరించి బడా పెట్టుబడి దారులకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని సీపీఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు అన్నారు. బిజెపి ని గద్దె దించుదాం, దేశాన్ని కాపాడుకుందాం నినాదంతో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరి గోడ పత్రికను శుక్రవారం ఉండిలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గంజి రాజు, సనపల శ్రీనివాస్, పతివాడ గణపతి, కె.రమేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

శశి పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుందర్

విశాలాంధ్ర-పాలకొల్లు: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున కూడా నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న శశి స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుందర్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం బృందం పాఠశాలను సందర్శించింది. అనంతరం సుందర్ మాట్లాడుతూ పాలకొల్లు లో ఉన్న శశి స్కూల్ యాజమాన్యం వారు శెలవు దినాలలో కూడా తరగతులు నిర్వహించుతారని, శుక్రవారం అంబేద్కర్ జయంతి అని కూడ చూడకుండా శశి యాజమాన్యం తరగతులు నిర్వహించడం పట్ల అభ్యంతరం తెలిపారు. శశి పాఠశాలపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు కే సుధీర్, కే దిలీప్ , వై సంతోష్ , ఆర్. మనిదీప్ , జీ నాని , కే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు రైతు భరోసా కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని క్షత్రియ సేవ సమితి ,పి యం పి అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం ట్రినిటీ హస్పల్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ అంబేద్కర్ జన్మ దిన సందర్భంగా ఇటువంటి సేవ కార్య క్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు జంపన పద్మావతి, రమేష్ రాజు, ఉప సర్పంచ్ జి. బాలరాజు, ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందచేశారు.

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గొప్పదార్శనికుడు

విశాలాంధ్ర-ఏలూరు: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్ప దార్శనికుడని టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. శుక్రవారం బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు స్థానిక మూడవ డివిజన్‌లో టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవాబు పేట కృష్ణ కాలవ వద్దనున్న విగ్రహానికి బడేటి చంటి, తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతా రామాంజనేయ చౌదరి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదన్నారు. పౌర హక్కులు హరించబడు తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరిపల్లి కిరణ్,కే బాబి, తోమాటి విక్టర్, గుంటూరు ప్రకాష్, యూత్ సరిపల్లి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమడోలులో: బిఆర్ అంబేద్కర్ దళితుల ఆరాధ్య దైవం అని తహసీల్దార్ సంషుద్దీన్ అన్నారు. పోలసానిపల్లి గ్రామంలోని కోళ్ల ఫారం ప్రాంత ప్రజలు ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సంబరాలకు ముఖ్యఅతిథిగా షంషుద్దీన్ హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూఅంబేద్కర్ భారత రాజ్యాంగం రచించి దేశాన్ని గణతంత్ర రాజ్యంగా చాటిన ధీరుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణకుమారి, వీఆర్వోలు సీలర్, మార్కండేయులు, వీఆర్ఏ సంఘ అధ్యక్షులు పేరా రాజు, ఉండి గంగాధర్, లక్ష్మణరావు, హ్యూమన్ రైట్స్ పట్టణ అధ్యక్షులు గంజి సుబ్బారావు, మండల అధ్యక్షుడు వీర్నాల గోవిందరావు తదితరులు ఉన్నారు.

జంగారెడ్డిగూడెంలో: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచానికే ఒక ఆదర్శప్రాయుడని తహశీల్దారు కే. స్లీవ జోజి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దార్ కె.స్లీవ జోజి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేయడమే కాకుండా భారత దేశానికి అత్యంత విలువైన రాజ్యాంగాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్లు వరలక్ష్మీ, రమేష్, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ రెవిన్యూ సహాయకులు పాల్గొన్నారు.

గణపవరంలో : గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక ఉద్యమ నిర్మాత, భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని సోషల్ వర్క్ శాఖ, తెలుగు శాఖ, ఎన్‌ఎస్‌ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిర్మల కుమారి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం జీవితాంతం అవిరళ కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి, స్థానిక సంత మార్కెట్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అక్కడ నివసించే నిరుపేదలకు పండ్లను చిన్నపిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామపంచాయతీ సర్పంచ్ మూరా అలంకారం, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ పి.మధురాజు, డాక్టర్ టి అక్కిరాజు, డాక్టర్ కె. స్వరూప రాణి, డాక్టర్ జి. వెంకట్రావు, డాక్టర్ జి. వెంకటరమణ, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారులు బి.రమేష్ కుమార్, డి.వి.వి. చిన సత్యనారాయణ, తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉంగుటూరులో: ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీ లక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరెంటెంట్ ఆంజనేయులు, ఈవోపీఆర్డి సంసిద్దిన్, పణి, మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అక్కుపల్లి గోకవరం లో సర్పంచ్ మిద్దె సత్యవతి వెంకటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి, పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలో అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

భీమవరంలో: ఈ దేశ భవిష్యత్తుని నిర్ణయించిన గొప్ప నేత , మహా మేధావి డాక్టరు బి ఆర్ అంబే ద్కర్ అని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు. డాక్టరు బి ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా శుక్రవారం భీమవరం కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ఒక పుస్తకం లాంటిదని ఆ పుస్తకం ఏ విధంగా చదువుతామో ఆ విధంగా అంబేద్కర్ జీవితం అర్థం అవు తుందన్నారు. సమాజం చదివినవాడు అంబేద్కర్ అని , సమాజంలో ఉన్న అసమానతలు పోగొట్టడం కోసం పోరాడారన్నారు. జిల్లా యస్‌పి యు. రవి ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు అంబేద్కర్ పోరాడారని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని పిలుపునిచ్చారన్నారు. ఇన్‌చార్జి జాయింటు కలెక్టరు ఎం. సూర్య తేజ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక గొప్ప ఆర్థిక వేత్తని ఆయన ఆలోచన విధానమే ఆర్బీఐ ఏర్పాటు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె . కృష్ణవేణి, అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు, రాష్ట్ర సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శోభారాణి, ఆర్ డి ఓ దాసి రాజు, డి యస్ పి బి. శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: స్థానిక శాఖ గ్రంధాలయం వద్ద గ్రంథ పాలకురాలు రాముడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, తెలుగు రచయిత(కవి) ఊటుకూరి వరప్రసాద్ మాట్లాడుతూ భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనకు చేసిన కృషిని అందరూ చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భీమవరం టౌన్‌లో : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు. దళిత ఐక్యవేదిక,ప్రకృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో 132వ జయంతి వేడుకలు శుక్రవారం రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంట సుందర్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన ఘనుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ అధ్యక్షులు గంట రాజ్ కుమార్,పాలపర్తి జవాన్,మరి పెట్టు మునియా, అద్దంకి దేవిద్దళిత నాయకులు పాల్గొన్నారు.

ఏపీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో : సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని పశ్చిమగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. వీరయ్య చౌదరి కొనియాడారు. శు క్రవారం ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వ ర్యంలో భీమవరం గ్యారేజీ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయం తోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం, స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఇలా ఎన్నో జటిలమైన సమస్యల పైన పోరాటం చేసి అందరికీ హక్కులు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవి కుమార్, కార్యదర్శి బి. స్మైల్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి అల్లం నారాయణ, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వైవి రావు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు శ్రీనివాస్, వైయస్సార్ మజ్దూర్ యూనియన్ నాయకులు నారాయణ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

లింగపాలెంలో : లింగపాలెం మండలంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మురళీకృష్ణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈయన జయంతిని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద జయంతి వేడుకలను నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కలరాయనగూడెంలోని ప్రజలు ఈ సందర్భంగా సహపంక్తి భోజనాలు చేశారు.

వి.ఆర్.ఎ.ల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: గ్రామ రెవిన్యూ అసిస్టెంట్ ఉద్యోగుల కనీస వేతనం అమలు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించాలని, నిలుపుదల చేసిన టి.ఎ.,డి. ఎలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం తాలూక ఆఫీస్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల గ్రామ రెవిన్యూ అసిస్టెంట్ సంఘ భీమవరం డివిజన్ ప్రెసిడెంట్ బైపే వెంకట అరవ విజ్ఞాని పండు, తాడేపల్లిగూడెం మండల ప్రెసిడెంట్ గుమ్మళ్ళ వెంకటేశ్వరరావు, గణపవరం మండల ప్రెసిడెంట్ వి. వెంకట్రావు, పెంటపాడు మండల ప్రెసిడెంట్ ధనరాజులు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి గ్రామ రెవిన్యూ కార్యాలయాల్లో సహాయకులుగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమకు చెల్లించాల్సిన కనీస వేతనాన్ని కూడా చెల్లించకుండా నెలకు రూ.10,500 చెల్లిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం వి.ఆర్.ఎ. ల సంఘం సెక్రటరీ నరసయ్య, తాతారావు, నక్కా సుబ్బారావు, 60 మంది వి.ఆర్.ఎ.లు పాల్గొన్నారు.

కాపా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర- నూజివీడు: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ రావి చర్ల సర్పంచి కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ జరిగింది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నూజివీడులో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నూజివీడు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గం శివారు గ్రామమైన మర్రి బంధం వరకు తెలుగు తమ్ముళ్లు రెండు వేల బైకులతో స్థానిక రాజీవ్ సర్కిల్ నుండి పట్టణంలో ప్రధాన వీధుల మీదుగా మర్రి బంధం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభం నుండి మర్రి బంధం చేరుకునే వరకు చంద్రబాబుకు, లోకేష్ కు, కాపాకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-భీమడోలు: సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సమాజానికి లబ్ధి చేకూరుతుందని జనసేనాని ఆకాంక్ష మేరకు గ్రామాల్లో పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయం అని జనసేన ఉంగుటూరు ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శు క్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా భీమడోలులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ధర్మరాజు ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేసారు.. ఈసందర్భంగా పార్టీ శ్రేణులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రత్తి మదన్, తాటిమళ్ళ రామ్మూర్తి, అజయ్, నిమ్మకాయల గణపతి, జనసేన వీరమహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంపద కేంద్రాన్ని పరిశీలించిన డిపిఓ

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామంలో ఉన్న సంపద కేంద్రాన్ని శు క్రవారం డిపిఓ జీవీకే మల్లికార్జునరావు పరిశీలిం చారు. గ్రామంలో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కార్యదర్శులకు సూచించారు. అనంతరం గ్రామసభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి షేక్ సంసిద్దీన్, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, గ్రామ సర్పంచి బందారు సింధు, పంచాయతీ కార్యదర్శి కె.వి గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం యర్రమిల్లిపాడు గ్రామంలో శు క్రవారం గ్రామ సర్పంచి తమ్మిన శ్రీనివాసరావు దాతృత్వంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజలకు దాహాన్ని ఇచ్చినందుకు చలివేంద్రం ఏర్పాటు చేశానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా దాతను పలు అభినందించారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : అగ్నిమాపక వారోత్సవాలు భాగంగా శుక్రవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో కేంద్ర అగ్నిమాపక అధికారి భాస్కర రామమ్ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు కేంద్రం పరిధిలో గల ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాపక సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు .

సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు తిరుపతిరావు కన్నుమూత

విశాలాంధ్ర- ఉండి: సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు రామాన తిరుపతిరావు(94) కన్నుమూశారు. గత 72 సంవత్సరాలుగా ఉండి గ్రామంలో హెూమియోపతి ఆర్ఎంపీ డాక్టర్‌గా విశేష వైద్య సేవలు అందిస్తూ శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వైసిపి ఆవిర్భావం తర్వాత జగన్మోహన్ రెడ్డి ఆశయాలు నచ్చి పార్టీలో చేరారు. కరోనా సమయంలో కూడా ధనిక పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి వైద్యం అందించి ఎంతోమంది ప్రాణాలు కాపాడారు. గాంధేయవాదిగా, సౌమ్యుడిగా విశేష కీర్తిని ఆర్జించిన ఈయన గత సంవత్సర కాలం నుండి పార్వతీ సమేత చెన్నమల్లేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యునిగా పనిచేశారు. ఈయన మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. తిరుపతిరావు మృతికి శ్రీ పార్వతీ సమేత చెన్న మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ, అర్చకులు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రామీణ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహించటంతో పాటు, వేసవిలో యువత మంచి మార్గంలో ఉంచేందుకు క్రీడా పోటీలను ఏర్పాటు చేసినట్టు ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి రాజేష్ తెలిపారు. ములగలంపాడు సర్పంచ్ మాట్లాడుతూ తన సోదరి రేమోళ్ళ సునీత మెమోరియల్ పేరుతో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసినట్టు ఈయన తెలిపారు. ఈ పోటీలు శుక్రవారం ప్రారంభించారు. మే 1 వరకు పోటీలు జరుగుతాయి. పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 25 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 10 వేలు నగదు, ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రోత్సాహ నగదును అందించనున్నట్టు సర్పంచ్ తెలిపారు. క్రీడా పోటీల ప్రారంభంలో కీ.శే. సునీత భర్త ఆర్.వి.వి.రామారావు, సునీత తల్లిదండ్రులు, మాజీ సర్పంచ్ దంపతులు మురళీ, లలితాదేవి, పోటీల నిర్వాహకులు ఉప సర్పంచ్ బంటు రాఘవులు, అందుగల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పెదపుల్లేరులో గ్రామసభ

విశాలాంధ్ర-ఉండి: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఉండి మండలం ఉండి, ఎండగండి, చిన్నపుల్లేరు, పెదపుల్లేరు, మహాదేవపట్నం తదితర గ్రామాలలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. శు క్రవారం ఉండి మండలం పెద్దపుల్లేరులో నిర్వహించిన గ్రామసభలో తొలుత గ్రామ పంచాయతీ సర్పంచ్ కరణం పార్వతి వెంకటేశ్వరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన గ్రామసభలో గ్రామంలోని ప్రధాన సమస్యలైన మంచినీరు, డ్రైనేజీ, వంటి సమస్యలపై దృష్టి సారించాలని గ్రామస్తులు పాలకవర్గానికి తెలియజేశారు. వీధి కుక్కలు బెడద ఎక్కువగా ఉందని వాటిని నిర్మూలించాలని కొంతమంది సర్పంచి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శుద్ధమైన మంచినీటిని అందించాలన్న ఉద్దేశంతో కొంతకాలం నుంచి మంచినీటి చెరువును బాగు చేయించి ఫిల్టర్ బెడ్లలో ఎప్పటికప్పుడు ఇసుక మారుస్తున్నామని తెలియజేశారు. అనంతరం గ్రామంలోని గర్భిణులకు సామూహిక సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాయి రాములమ్మ, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వైసిపి నాయకులు ఎడ్ల సత్యనారాయణ, శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి శివాజీ, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ధర్మరాజు సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-ఉంగుటూరు: సేవా కార్యక్రమాలతో పాటు క్రీడా రంగాన్ని కూడా ప్రోత్సహిస్తున్న శ్రీ లక్ష్మీ నారాయణ ఫౌండేషన్ చైర్మన్ పత్స మట్ల ధర్మరాజు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉంగుటూరు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు ఉంగుటూరు శివారు కొత్త ఉంగుటూరులో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పోటీల నిర్వాహకులు, శ్రీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్, ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులలో నైపుణ్యం పెంపొందించేందుకు ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో 39 టీములు పాల్గొంటాయి.

అంబేద్కర్ ఆలోచన విధానం అభివృద్ధికి మేల్కొల్పు

విశాలాంధ్ర - గోపాలపురం : అంబేద్కర్ ఆలోచన విధానమే జాతి మనుగడకు మార్గదర్శకమని ఎమ్మెల్యే తలారి వెంకటరావు కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను వాడవాడలా ఆయన విగ్రహాలకు పలువురు నాయకులు అభిమాన సంఘాలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు స్థానిక గోపాలపురం పంచాయతీ కార్యాలయం వద్ద, కొవ్వూరుపాడు దొండపూడి గ్రామాలలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అంబేద్కర్ అందరివాడేని కేవలం ఒక సామాజిక వర్గానికి పరిమితమైన వాడు కాదని గుర్తు చేశారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు పెద్దగూడెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ విద్య ద్వారానే అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చిన వాళ్ళమవుతామని తెలియజేశారు. జనసేన పార్టీ నాయకులు దొడ్డిగర్ల సువర్ణ రాజు మండలంలోని చెరుకుమిల్లి చిట్యాల వేల చింతలగూడెం గోపాలపురం గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి స్వీట్స్ పంచారు. స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీఐ ఏ శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించి వీద్యార్థనులు ప్రదర్శించిన బుర్రకథను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎస్ కే ఖాదర్ వలీ, కోసం రామ్మోహన్ రెడ్డి, వింత అమర ప్రసాద్ రెడ్డి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పైడి శిరీష, వింజమూరి సుబ్బారావు, తెదేపా నాయకులు జేష్ఠ శ్రీధర్ చదరవాడ ప్రసాద్ కొర్లపాటి రాము మద్దిపాటి సతీష్ అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు. పలు గ్రామాలలో సాయంత్రం అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

దేవరపల్లిలో :భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవరపల్లిలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. దేవరపల్లిలో గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. దేవరపల్లి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన నాయకులు డి సువర్ణ రాజు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లి గోపాలపురం నల్లజర్ల ద్వారకా తిరుమల లో 25 అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లు అర్పించి స్వీట్లు అందజేశారు. దేవరపల్లిలో గోపాలపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహం పూలమాలవేసి నివాళులర్పించి అంబేద్కర్ గూర్చి ఆయన వివరించారు. మండలంలో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

గోకవరంలో :భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు వాడవాడలా అత్యంత ఘనంగా నిర్వహించారు.. గోకవరంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి పాటంశెట్టి సూర్యచంద్ర పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోకవరం మండల అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి దోసపాటి సుబ్బారావు, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు నేతల నరేంద్ర, మాల మహానాడు నియోజకవర్గ ప్రెసిడెంట్ నక్క రామరాజు, గోకవరం టౌన్ అధ్యక్షులు పదిలం మురళి, గోకవరం మండలం మీడియా సెల్అధ్యక్షులు మహిపాల పాండురాజు, గోకవరం మండల ప్రధాన కార్యదర్శి చల్లపల్లి ప్రసాద్, గోకవరం మండలం రైతు విభాగం అధ్యక్షుడు ప్రగడ ప్రభ, జన సైనికులు అంబటి శ్రీను, కరిబండిసాయి, ప్రగడ తిలక్ మరియు దళిత సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

రాజమండ్రి ఎంపీ కార్యాలయంలో : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఏ కొందరి వాడో కాదని.. అందరి వాడని, దేశ ప్రజలందరి గుండెల్లో చిరస్మరణీయుడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. అంబేద్కర్ 132వ జయంతిని రాజమండ్రి వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో శుక్రవారం ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. 1891 ఏప్రిల్ 14న జన్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1956 డిసెంబరు 6న మహా నిర్యాణం పొందారని చెప్పారు. కేవలం 65 సంవత్సరాలు మాత్రమే జీవించిన అంబేద్కర్ ఎన్నో మైలు రాళ్ళను అధిగమించారని, సమాజంలో మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో పోలు విజయలక్ష్మి, తెలుకుల గాండ్ల కార్పొరేషన్ ఛైర్పర్సన్ సంకిస భవానీ ప్రియ,నక్క నగేష్, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, నగర యూత్ అధ్యక్షుడు పితా రామకృష్ణ,కటం రజనీకాంత్, ముత్యాల వీర అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో : అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి పి అన్నపూర్ణ పేర్కొన్నారు అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు బొబ్బ భారతి అధ్యక్షతన అసోసియేషన్ మీటింగ్ హాల్ వద్ద జయంతి వేడుక ఘనంగా జరిగింది. అసోసియేషన్ అధ్యక్షురాలు బొబ్బ భారతి, సెక్రటరీ తక్కెళ్ళ చిట్టిబాబు, న్యాయవాదులు నీరుకొండ సూర్యనారాయణ, బి వి సుబ్బారావు, టిఎస్వి రమణమూర్తి, వర్రె నాగ మురళి, బందెల సువర్ణ రాజు పలువురు వక్తలు అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు మేజిస్ట్రేట్ కే శారదాంబ, అసోసియేషన్ ట్రెజరర్ వీఆర్వి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఎం.గోపి, సెక్రటరీ టి.రవీంద్ర, స్పోర్ట్స్ సెక్రటరీ యాదాటి ప్రకాష్, న్యాయవాదులు ఎం.భాగ్య శేఖర్, ఉండి సూరిబాబు, నంద పరసాల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కరపలో: అంబేద్కర్ ఒక కులానికో, ఒక ప్రాంతానికి ఒక మతానికి నాయకుడు కాదని ఆ మహనీయుడు అందరు వాడని కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. కరప మండలంలో వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో కురసాల కన్నబాబు పాల్గొన్నారు. కరప పిహెచ్ ఎదురుగా ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి కన్నబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు మాతా అప్పారావు, అవినాష్, రాఘవ, సురేష్ ,నూకరాజు సాదే కుమార్, కామేశ్వరరావు, మారేళ్ళ వెంకటరమణ, సోని, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పింకీ శ్రీలక్ష్మీ సత్తిబాబు, జడ్పిటిసి వై సుబ్బారావు, వైస్ ఎంపీపీ వీర రాఘవులు ఎస్సై నౌదు రామకృష్ణ, సర్పంచులు బుజ్జి, రామారావు, సర్పంచ్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో వృద్ధులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మామిడికుదురులో : భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మామిడికుదురు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల అంబేద్కర్ యువజన సంక్షేమ సంఘం, మండల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుసుమ వనజ కుమారి శ్రీధర్, నగరం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ షేక్ జానీ భాషా, తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నాగలక్ష్మమ్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పలు గ్రామాల్లో ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు, వివిధ పార్టీల మండల శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వాడవాడలా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా చినకొండేపూడి ఎస్‌సి పేటలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద 150 అడుగుల జై బీం జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీ నిర్వహించారు. సీపీఐఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పలివెల వీరబాబు సీతానగరం బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. సింగవరం గ్రామంలో బాదం చెట్టు కొలనీలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్, బాబు జగజీవన్ రావ్ విగ్రహాలను ఆవిష్కరించి వాటికి పాల అభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దా నాగరాజు, చిట్టి స్వామి, సర్పంచ్ సంగన చినపోసియ్య, నందమూరి వెంకటరమణ, శ్రీదేవి, రాధ, మట్టా శ్రీనివాస్, ముత్యం వెంకటేశ్వరరావు, మొదలగు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్6 ప్రమాణాల కోసం ఉత్పత్తి శ్రేణిని ఆధునీకరించిన ఇసుజు మోటర్స్

విశాలాంధ్ర-భీమవరం: ఇసుజు మోటర్స్ ఇండియా తమ మొత్తం శ్రేణి పికప్ వాహనాలు ఎస్‌యువీలను ఆధునీకరించడంతో పాటుగా నూతన బీఎస్ 6 ఫేజ్ 2 ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది. తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను సమూలంగా ఆధునీకరించడంతో పాటుగా ఎంపిక చేసిన మోడల్స్‌కు నూతన ఫీచర్లను జోడించింది. ఈ ఉత్పత్తులు మెరుగైన శైలి, భద్రత, సౌకర్యం, సమర్థత మరియు ఉద్గార ప్రమాణాలను అందిస్తాయి. ఇసుజు డి మాక్స్ వి క్రాస్ జెడ్ ఫోర్ ఎక్స్ టూ ఏ టీ వేరియంట్ ఇప్పుడు తమ శైలిని మరింతగా పెంచుకుంది. ప్రకాశవంతమైన నూతన రంగు వెలెన్సియా ఆరెంజ్‌ను వ్యక్తిగత వాహన శ్రేణి కలర్ ప్యాలెట్‌కు జోడించారు.ఇసుజు డీ మ్యాక్స్ రెగ్యులర్ క్యాబ్ మరియు ఎస్ క్యాబ్ మోడల్స్‌లో (యాక్టివ్ సెలెక్టివ్ క్యాటలిస్ట్ రిడక్షన్) ఉంది. దీనిని ఆఫ్టర్ ట్రీట్‌మెంట్ డివైజెస్ సెట్‌కు జోడించారు. దీనిలో ఎల్ ఎన్ టి కూడా ఉంటాయి. ఇవి ప్రభావ వంతంగా ఉద్గార వాయువులు, పార్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం)ను నిర్వహిస్తాయి. ఇసుజు డి మ్యాక్స్ రెగ్యులర్ క్యాబ్ మరియు ఎస్ క్యాబ్ మాత్రమే ఈ విభాగంలో ఎలక్ట్రానికల్ నియంత్రించబడిన హాట్ మరియు కోల్డ్ ఈజీఆర్ (ఎగ్జాస్ట్ గ్యాస్ రీసర్క్యులేషన్)ను ఆప్టిమల్ ట్రీట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కోసం కలిగిన వాహనాలుగా నిలిచాయని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

నాణ్యమైన విద్యతోనే సమాజాభ్యున్నతి

విశాలాంధ్ర - ఆలమూరు : ఒక తరానికి మనం అందించే అమూల్యమైన విద్య, సంస్కారం ముందు తరాల వారికి మేలుబాట అవుతుందని ఆలమూరు మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తహసీల్దార్ ఐపి శెట్టి, ఎంఈఓ మురళి సత్యనారాయణ, ఎస్సై శివప్రసాద్ అన్నారు. కొత్తపేట డిఎస్పి వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలమూరు మండలం చెముదులంక శ్రీసత్య విద్యా నికేతన్ పాఠశాల 23వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవంలో వారు మాట్లాడుతూ గుణాత్మకమైన విద్యను అందించడం ద్వారా అనేక అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బిసి ఉద్యోగుల కార్యవర్గం అధ్యక్షుడు గుత్తుల వీర బ్రహ్మం, పాఠశాల ముఖ్య సలహాదారుడు జీజే పుత్ర కుమార్, కరస్పాండెంట్ జి. విజయకుమార్, ప్రిన్సిపాల్ పి. స్వాతి, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.